ఈ-పేపర్ తెలుగు డైలీ | 8PM

ఇయ్యాల్టి NEWS

Local 2 GlobaL

https://epaper.eyyaltynews.in/

శనివారం 29 ఆగస్టు 2026

హైదరాబాద్‌కు రెయిన్ అలర్ట్.. మబ్బులు కమ్మినయ్..

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, ఆగస్టు 28

:హైదరాబాద్ నగరవాసులకు వెదర్ డిపార్ట్‌మెంట్ నుంచి బిగ్ అలర్ట్. నగరంలో రాబోయే కొద్ది గంటల్లో వర్షాలు పడే ఛాన్స్ ఉందని వాతావరణ నిపుణులు హెచ్చరించారు. ముఖ్యంగా వెస్ట్, మిడిల్ హైదరాబాద్ పరిధిలోని గచ్చిబౌలి, నానక్‌రామ్‌గూడ, కోకాపేట్, మణికొండ, షేక్‌పేట్, తోలిచౌకి, మెహదీపట్నం, గోల్కొండ, కార్వాన్, బార్కస్, బండ్లగూడ జాగీర్, రాజేంద్రనగర్, చార్మినార్, గోషామహల్ ప్రాంతాల్లో రాబోయే గంటలో స్వల్పకాలిక వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. కొన్ని ప్రాంతాల్లో సుమారు 10 నిమిషాల పాటు వాన పడొచ్చని అంచనా. ఇప్పటికే నగరాన్ని దట్టమైన మబ్బులు కమ్మేశాయి. పలుచోట్ల వాతావరణం చల్లబడటంతో 'వాన పడుతుందా.. లేక మబ్బులతోనే సరిపెడుతుందా?' అన్న సీన్ కనిపిస్తోంది. వాహనదారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు.

టీచర్లకు టెట్ డేట్ ఫిక్స్.. సెప్టెంబర్ 8, 9న ఎగ్జామ్!

2..

ఉగ్రవాదానికి నో చెప్పేద్దాం.. సెంట్రల్ ఏషియాలో మోదీ బిగ్ టూర్!

2లో..

నేపాల్‌కు తప్పలేదు.. విదేశీ సాయం ఓకే..

భారత్ సహా 4 దేశాల రెస్క్యూ టీమ్స్‌కు గ్రీన్ సిగ్నల్

2లో..

నెట్టింట గాడిద బైక్ హంగామా.. గోయెంకా కామెంట్ అదుర్స్!

3లో..

వచ్చినోళ్లు 'మస్తు' ఖుషీ..

రానోళ్లు 'ఫుల్లు' నారాజ్..!

➢అంబర్‌పేటలో ఇందిరమ్మ ఇండ్ల లక్కీ లాటరీ..

➢480 ఇళ్ల కోసం 2 వేల మందికి పైగా పోటీ!

➢పొద్దుగాల 11 గంటలకు షురూ..

➢సాయంత్రం 5 దాకా టెన్షన్.. టెన్షన్!

ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, ఆగస్టు 29

అంబర్‌పేటలో ఇయ్యాల ఇందిరమ్మ ఇండ్ల లక్కీ డ్రా జోరుగా నడిచింది. పొద్దుగాల 11 గంటలకు మొదలైన డ్రా.. దాదాపు సాయంత్రం 5 గంటల దాకా సాగింది. 480 ఇళ్ల కోసం 2 వేల మందికి పైగా అర్హత సాధించడంతో.. ఎవరి పేరు వస్తదోనని అందరి గుండెల్లో దడదడ అయ్యింది.

మహారాణాలో ఇందిరమ్మ ఇండ్ల లక్కీ డ్రా ప్రారంభించి మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

మహారాణాలో లక్కీ డ్రా కు హాజరైన లబ్ధిదారులు

ముందు ఎస్సీ, ఎస్టీ.. ఆ తర్వాత బీసీ, జనరల్.. 'అదృష్టం ఎటు కొడ్తదో!' ప్రభుత్వ నిబంధనల ప్రకారం ముందుగా ఎస్సీ, ఎస్టీ కేటగిరీలకు.. ఆ తర్వాత బీసీ, జనరల్ కేటగిరీల్లో లక్కీ డ్రా తీశారు. ఒక్కో టోకెన్ బయటకు వస్తున్న కొద్దీ.. హాల్లో కూర్చున్నోళ్ల గుండెల్లో సౌండ్ పెరిగిపోయింది. మన నంబర్ వస్తదా.. రాదా అన్న టెన్షన్‌తో అందరి చూపు డ్రా బాక్సుపైనే పడింది

పేరు వచ్చినోళ్లకు 'వహ్ భాయ్.. మన ఇల్లు పక్కా!'..

రానోళ్లకు 'అబ్బా.. అదృష్టం ఇంత దూరమా!'

డ్రాలో ఇల్లు దక్కినోళ్ల మొహాల్లో ఫుల్ ఖుషీ. ఎన్నాళ్లుగానో ఎదురుచూసిన సొంతింటి కల నిజమైందన్న ఆనందంతో సంబురపడిపోయిన్రు. ఇక పేరు రానోళ్ల పరిస్థితి మాత్రం నారాజ్. అయిపోయిన్రు..అర్హత ఉంది.. ఆశ ఉంది.. కానీ లక్ మాత్రం హ్యాండ్ ఇచ్చింది అంటూ నిరాశగా వెనుదిరిగిన్రు. మొత్తానికి అంబర్‌పేటలో ఇయ్యాల 480 కుటుంబాలకు లక్కీ.. మిగతా వేలాది కుటుంబాలకు 'ఇంకోసారి చూద్దాం భాయ్' అన్న పరిస్థితి కనిపించింది. డ్రా ముగిసినా.. ఇల్లు రానోళ్ల ముఖాల్లో మాత్రం ఆ టెన్షన్ ఇంకా అలాగే కనిపించింది!

స్కూల్‌లో సీవరేజ్ సీన్ చూసి... ఎమ్మెల్యే కాలేరు ఫైర్..

ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, ఆగస్టు 28:

అంబర్‌పేట నియోజకవర్గంలో సీవరేజ్ సమస్యపై ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ సీరియస్‌గా ఫోకస్ పెట్టారు. రాజా బహదూర్ వెంకటరామారెడ్డి బాలికల పాఠశాల ప్రాంగణాన్ని సందర్శించిన ఎమ్మెల్యే.. అక్కడి సెవరేజ్ లైన్ సమస్యను స్వయంగా పరిశీలించారు. పరిసరాల్లో పారిశుధ్య పరిస్థితులపై ఆరా తీసి, సంబంధిత అధికారులతో డిస్కస్ చేశారు. సమస్య మళ్లీ మళ్లీ రాకుండా పర్మనెంట్ సొల్యూషన్ ఇవ్వాలే అంటూ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా సెవరేజ్ లైన్ పనులను వెంటనే చేపట్టాలని సూచించారు. స్కూల్ పరిసరాల్లో శానిటేషన్‌పై స్పెషల్ ఫోకస్ పెట్టాలని స్పష్టం చేశారు. పిల్లల ఆరోగ్యానికి ఎలాంటి ఇబ్బంది రాకుండా పనులు త్వరగా కంప్లీట్ చేయాలని అధికారులను ఆదేశించారు.

దుర్గానగర్ దర్గామైసమ్మకు 20 ఏండ్లు.. అమ్మవారిని దర్శించుకున్న గౌతమ్‌రావు!

ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, ఆగస్టు 28:

గోల్నాక డివిజన్ దుర్గానగర్‌లోని శ్రీ దర్గామైసమ్మ ఆలయ 20వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా షురూ అయ్యాయి. ఈ సందర్భంగా శనివారం బీజేపీ సీనియర్ నేత డాక్టర్ ఎన్. గౌతమ్‌రావు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయానికి వచ్చిన ఆయనకు దేవస్థాన కమిటీ ప్రతినిధులు కె. దుర్గాప్రసాద్‌రెడ్డి, ఎనుగంటి నరేందర్, వి. శంకర్, వి. మల్లేష్, బి. రమేష్ తదితరులు ఘనంగా సన్మానం చేశారు. వార్షికోత్సవ వేడుకలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి.

గణేశ్ ఊరేగింపుకు ట్రాఫిక్ కాప్స్ ఫుల్ అలర్ట్.. చెట్లు, కేబుల్స్‌కు 'కట్'!

ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, ఆగస్టు 28:

హైదరాబాద్‌లో వినాయక నిమజ్జనం సజావుగా సాగేందుకు కాచిగూడ ట్రాఫిక్ పోలీసులు, జీహెచ్ఎంసీ సిబ్బంది ముందస్తు యాక్షన్‌లోకి దిగారు. పెద్ద గణేశ్ విగ్రహాల ఊరేగింపులో చెట్ల కొమ్మలు, కేబుల్ వైర్లు అడ్డం రాకుండా స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. ప్రత్యేక టీమ్స్ రంగంలోకి దిగి ఇబ్బంది కలిగించే ప్రాంతాలను గుర్తించి కొమ్మలు, వైర్లను తొలగిస్తున్నాయి. కాచిగూడ ట్రాఫిక్ పీఎస్ పరిధిలో ఇన్‌స్పెక్టర్ కౌశిక్ ఆధ్వర్యంలో శనివారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు.

జీహెచ్ఎంసీ సిబ్బందితో కలిసి ట్రాఫిక్ సిబ్బంది దుర్గాప్రసాద్, నారాయణరెడ్డి పాల్గొని అడ్డంకులను క్లియర్ చేశారు. నిమజ్జనం జల్సాగా జరగాలంటే రూట్ క్లియర్ ఉండాలే భాయ్ అంటూ అధికారులు ముందస్తు ఏర్పాట్లు ముమ్మరం చేశారు.

సెప్టెంబర్ 7 నుంచి అసెంబ్లీ సీన్ షురూ..

'కేసీఆర్ రండి.. చర్చిద్దాం' అంటున్న రేవంత్!

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, ఆగస్టు 28

:తెలంగాణ అసెంబ్లీ, శాసన మండలి సమావేశాలకు ముహూర్తం ఫిక్స్ అయింది. సెప్టెంబర్ 7 నుంచి ఉదయం 10 గంటలకు ఉభయ సభలు ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు అసెంబ్లీ కార్యదర్శి అధికారిక సర్కులర్ జారీ చేశారు. రాబోయే సమావేశాల్లో ప్రభుత్వ పాలసీలు, డెవలప్‌మెంట్ పనులు, సంక్షేమ స్కీములు, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, సాగునీటి ప్రాజెక్టులపై హాట్ హాట్ డిస్కషన్ జరిగే ఛాన్స్ ఉంది. గత బీఆర్ఎస్ పదేళ్ల పాలన, కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుపై సభలో డీటెయిల్ చర్చకు రెడీ అని సీఎం రేవంత్‌రెడ్డి ఇప్పటికే సవాల్ విసిరారు. 'కేసీఆర్ కూడా అసెంబ్లీకి వచ్చి చర్చలో పాల్గొనాలి' అంటూ పిలుపునిచ్చారు. మారిన పొలిటికల్ సీన్, రగులుతున్న సామాజిక అంశాల నేపథ్యంలో ఈసారి అసెంబ్లీ సమావేశాలు తెలంగాణ పాలిటిక్స్‌లో ఫుల్ హీట్ పెంచే అవకాశముంది.

ఓటర్లకు నోటీసుల గోల..

సర్ గడువు పెంచాలంటున్న రేవంత్!

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, ఆగస్టు 28

తెలంగాణలో ఓటర్ల జాబితా స్పెషల్ రివిజన్‌పై సీఎం రేవంత్‌రెడ్డి ఈసీకి లెటర్ రాశారు. ఓటర్లకు ఇబ్బందులు లేకుండా సవరణ గడువు సెప్టెంబర్ 16 నుంచి మరో నాలుగు వారాలు పొడిగించాలంటూ విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో దాదాపు 73.39 లక్షల మంది ఓటర్లు ఏఎస్డీడీ లిస్ట్‌లో ఉండటం టెన్షన్ కలిగిస్తోందన్నారు. డ్రాఫ్ట్ రోల్‌లో లోపాలు, మ్యాపింగ్ లేకపోవడంతో చాలామంది మళ్లీ తమ అర్హత ప్రూవ్ చేసుకోవాల్సిన పరిస్థితి వచ్చిందని తెలిపారు. ఇప్పటికే 92.86 లక్షల మందికి నోటీసులు ఇచ్చారని చెప్పారు. హైదరాబాద్, మేడ్చల్, రంగారెడ్డి జిల్లాల్లోనే 58.6 శాతం కేసులు ఉన్నాయని లేఖలో పేర్కొన్నారు. నోటీసులు అందిన వారికి ఆధారాలతో సమాధానం ఇచ్చేందుకు 3--4 వారాల టైమ్ ఇవ్వాలని కోరారు. గ్రామసభలు, మున్సిపల్ వార్డుల్లో ఓటర్ల జాబితాను చదివి వినిపించాలని, పోలింగ్ బూత్‌ల వద్ద హెల్ప్‌డెస్క్‌లు పెట్టాలని సూచించారు. ఓటు హక్కు ఎవరికీ పోకుండా చూడాలన్నదే మా ఫోకస్ అని సీఎం స్పష్టం చేశారు.

మెట్రో ఆన్‌లైన్ టికెట్‌కు 'గేట్' షాక్.. స్కాన్ కాక ప్రయాణికుల గోస!

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, ఆగస్టు 28

:హైదరాబాద్ మెట్రో ఆన్‌లైన్ సేవల్లో శనివారం మరోసారి అంతరాయం ఏర్పడింది. ఉదయం ఆన్‌లైన్‌లో టికెట్లు బుక్ చేసుకున్న ప్రయాణికులకు గేట్ల దగ్గరే 'సీన్' రివర్స్ అయింది. స్టేషన్ల గేట్ల వద్ద టికెట్లు స్కాన్ చేసే సెన్సార్లు పనిచేయకపోవడంతో ప్రయాణికులు లోపలికి, బయటికి వెళ్లలేక ఇబ్బందులు పడ్డారు. ఆఫీసులు, కాలేజీలకు వెళ్లే టైమ్‌లో ఈ గందం రావడంతో స్టేషన్ల దగ్గర భారీ క్యూ లైన్లు ఏర్పడ్డాయి. సమస్యను సెట్ చేయాల్సిన సిబ్బంది కూడా వెంటనే పరిష్కారం చూపలేకపోవడంతో ప్రయాణికుల అసహనం మరింత పెరిగింది. టికెట్ తీసుకున్నాం భాయ్. . గేట్ మాత్రం తీయట్లే అంటూ నగరవాసులు మండిపడ్డారు. ఆన్‌లైన్ సేవల్లో పదేపదే ఇలాంటి అంతరాయాలు ఎందుకు వస్తున్నాయంటూ ప్రయాణికులు ప్రశ్నిస్తున్నారు.

ఇయ్యాల్టి న్యూస్
NEWS
Local 2 GlobaL
https://epaper.eyyaltynews.in/

సౌతాఫ్రికాకు నమీబియా మళ్లీ ఝలక్.. పసికూన జట్టు దుమ్ములేపింది!

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, ఆగస్టు 29:

టీ20లో నమీబియా మళ్లీ ఇరగదీసింది. 10 నెలల గ్యాప్‌లోనే సౌతాఫ్రికాకు రెండోసారి షాక్ ఇచ్చి సంచలనం సృష్టించింది. ట్రై సిరీస్‌లో శుక్రవారం జరిగిన మ్యాచ్‌లో 18 పరుగుల తేడాతో సౌతాఫ్రికాను చిత్తు చేసింది. తొలుత బ్యాటింగ్ చేసిన నమీబియా 20 ఓవర్లలో 9 వికెట్లకు 163 రన్స్ చేసింది. ట్రెలింక్(60), స్టీన్‌కాంప్(41) దంచికొట్టారు. చేజింగ్‌లో సౌతాఫ్రికా తడబడింది. బ్రెవిస్(75) ఒక్కడే గట్టిగా పోరాడినా ఫాయిదా లేకపోయింది. నమీబియా బౌలర్లు ట్రంపెల్మాన్, జేజే స్మిత్ చెరో మూడు వికెట్లు తీసి సౌతాఫ్రికా బ్యాటింగ్‌కు చెక్ పెట్టారు. చివరి ఓవర్‌లో 28 రన్స్ కావాల్సి ఉండగా స్మిత్ కేవలం 9 పరుగులే ఇచ్చి రెండు వికెట్లు పడగొట్టి నమీబియాకు అదిరిపోయే విక్టరీలిలి అందించాడు.

22-ఏ భూములపై బీజేపీ సమర శంఖం..

రాంచందర్‌రావు సారథ్యంలో కీలక భేటీ!

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, ఆగస్టు 29:

తెలంగాణలో బీజేపీ బలం పెంచుకునే పనిలో ఫుల్ బిజీగా ఉంది. ప్రజా సమస్యలపై పోరాటాలకు రెడీ అవుతోంది. ఇప్పటికే ఫీజు బకాయిల కోసం దీక్ష చేసిన పార్టీ.. ఇప్పుడు 22-ఏలో చేర్చిన భూముల బాధితుల కోసం మరో పోరుకు సిద్ధమైంది. వచ్చే నెల 5, 6 తేదీల్లో దీక్ష చేపట్టనుంది. ఈ నేపథ్యంలో శనివారం పార్టీ చీఫ్ రాంచందర్‌రావు అధ్యక్షతన కీలక మీటింగ్ జరగనుంది. ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఇందులో పాల్గొంటారు. 22-ఏ భూముల ఇష్యూపై చేపట్టే దీక్ష కార్యాచరణపై డీటెయిల్‌గా చర్చించనున్నారు. పార్టీ బలాబలాలు, భవిష్యత్ యాక్షన్ ప్లాన్‌పైనా నేతలకు రాంచందర్‌రావు దిశానిర్దేశం చేయనున్నట్లు సమాచారం. మీటింగ్ తర్వాత బీజేపీ నెక్ట్స్ స్టెప్‌పై ఆయన క్లారిటీ ఇచ్చే ఛాన్స్ ఉంది.

'నాకోసం ఆగరా?'.. లక్కీ డ్రాపై దానం నాగేందర్ ఫైర్!

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, ఆగస్టు 29:

ఖైరతాబాద్‌లో ఇందిరమ్మ టవర్స్ లక్కీ డ్రా రచ్చకు దారితీసింది. ఎమ్మెల్యే దానం నాగేందర్ వచ్చేలోపే లబ్ధిదారుల ఎంపిక కోసం డ్రా ప్రారంభించడంపై ఆయన అధికారులపై భగ్గుమన్నారు. బంజారాహిల్స్‌లోని కొమరం భీమ్ ఆదివాసీ భవన్‌లో డ్రా ఏర్పాటు చేయగా.. ఎమ్మెల్యే వచ్చే వరకు ఆగకుండా ఎలా స్టార్ట్ చేస్తారు.. ప్రోటోకాల్ తెలియదా అంటూ అధికారులను నిలదీశారు. తన మాటకు విలువ లేకుండా పోయిందంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తూ కార్యక్రమం మధ్యలోనే అలిగి వెళ్లిపోయారు. అధికారులు మర్యాదగా వ్యవహరించాలని, ఇష్టమొచ్చినట్టు చేస్తే ఎమ్మెల్యేలు ఎందుకని ప్రశ్నించారు. 'ఇళ్ల రాని వాళ్లంతా నా దగ్గరకు రండి.. అందరికీ ఇళ్లు ఇప్పిస్తా' అంటూ హామీ ఇచ్చారు. ప్రోటోకాల్ ఉల్లంఘించిన అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు.

కీవ్‌పై రష్యా డ్రోన్ దాడి.. గోదాము బ్లాస్ట్‌తో 27 మంది మృతి!

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, ఆగస్టు 29:

ఉక్రెయిన్‌పై రష్యా మరోసారి భీకర దాడికి దిగింది. రాజధాని కీవ్ శివార్లలో రష్యా డ్రోన్ ఓ భారీ గోదామును ఢీకొట్టడంతో భారీ బ్లాస్ట్ సంభవించింది. గోదాములో పేలుడు పదార్థాలు ఉండటంతో మంటలు ఆకాశాన్నంటాయి. ఈ ఘటనలో 27 మంది మృతి చెందగా.. వందలాది మంది గాయపడ్డారు. అర్ధరాత్రి జరిగిన దాడితో చుట్టుపక్కల ప్రాంతమంతా అగ్నిగుండంగా మారింది. పరిస్థితి విషమంగా ఉండటంతో మృతుల సంఖ్య మరింత పెరిగే ఛాన్స్ ఉందని కీవ్ సైనిక పరిపాలన విభాగం తెలిపింది. ఘటనపై అధ్యక్షుడు జెలెన్‌స్కీ సీరియస్ అయ్యారు. జనావాసాల మధ్య పేలుడు పదార్థాలు ఎలా నిల్వ చేశారనే దానిపై సమగ్ర విచారణకు ఆదేశించారు. అయితే రష్యా మాత్రం తాము సాధారణ గోదాముపై కాదని.. ఉక్రెయిన్ డ్రోన్ తయారీ సామగ్రి నిల్వ చేసిన ఆయుధాగారంపైనే దాడి చేశామని క్లారిటీ ఇచ్చింది.

అప్పుల తెలంగాణలోనూ సంక్షేమం ఆగలే.. పొంగులేటి ఫైర్!

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, ఆగస్టు 29

: ధనిక తెలంగాణను అప్పుల రాష్ట్రంగా మార్చినా.. పేదోళ్ల సంక్షేమాన్ని మాత్రం ఆపలేదని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. నూతనకల్, మద్దిరాల మండలాల్లో 15 గ్రామాలకు చెందిన దాదాపు 3 వేల ఎకరాలకు భూమి పట్టాలు అందిస్తున్నామని చెప్పారు. పిల్లల చదువులు, ఇతర అవసరాలకు భూమిని అమ్ముకోలేక ఇబ్బందులు పడుతున్న వారి సమస్యలు తమ దృష్టికి వచ్చాయని తెలిపారు. ప్రభుత్వం చిత్తశుద్ధితో పట్టాదార్ పాస్‌బుక్కులు పంపిణీ చేస్తోందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా తొలి విడత ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చామని, రూ.63 వేల కోట్ల మేర ఆడబిడ్డలకు సున్నా వడ్డీ రుణాలు అందించామని చెప్పారు. వచ్చే ఏడాదిన్నరలో ప్రతి అంగుళం సర్వే చేస్తామని, దొంగ పట్టాలను గుర్తిస్తామని స్పష్టం చేశారు. పేదోళ్లకు ఇళ్లు ఇస్తుంటే ప్రతిపక్షాలు విషం చిమ్ముతున్నయ్ అంటూ ఘాటుగా మండిపడ్డారు. మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

చాక్లెట్ ముసుగులో గంజాయి దందా..

శామీర్‌పేట్‌లో పోలీసుల దుమ్ములిపిర్రు!

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, ఆగస్టు 29:

శామీర్‌పేట్‌లో గంజాయి చాక్లెట్ల దందా గుట్టురట్టైంది. యూత్, చిన్నారులే టార్గెట్‌గా పాన్‌షాప్ ముసుగులో గంజాయి అమ్ముతున్న వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. బిహార్‌కు చెందిన బైద్‌నాథ్ భార్య పూజారితో కలిసి శామీర్‌పేట్‌లో పాన్‌షాప్ నడుపుతున్నాడు. ఈజీ మనీకి అలవాటుపడి గంజాయిని చాక్లెట్ల రూపంలో విక్రయిస్తున్నట్టు పోలీసులకు సమాచారం అందింది. దీంతో షాపుపై రైడ్ చేసిన పోలీసులు బైద్‌నాథ్‌ను అదుపులోకి తీసుకున్నారు. అతడి వద్ద నుంచి 25 కేజీల బరువున్న 5,298 గంజాయి చాక్లెట్ ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నారు. భార్య పూజారి పరారీలో ఉండటంతో ఆమె కోసం గాలింపు చేపట్టారు. స్కూళ్లు, కాలేజీల దగ్గర నిఘా పెంచిన పోలీసులు.. పిల్లలు కొనుగోలు చేసే ఫుడ్ విషయంలో పేరెంట్స్ జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు.

దివ్యాంగులపై దయలేని సర్కార్ ఎందుకు: హరీశ్‌రావు !

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, ఆగస్టు 29:

దివ్యాంగులపై దయ లేని ప్రభుత్వం కూడా ఓ ప్రభుత్వమేనా? అంటూ మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు కాంగ్రెస్ సర్కార్‌పై మండిపడ్డారు. ఎల్‌బీనగర్‌లో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ.. దివ్యాంగుల కోసం కేసీఆర్ ప్రభుత్వం చేసిన పనులను గుర్తుచేశారు. బీఆర్ఎస్ హయాంలో దివ్యాంగుల పెన్షన్‌ను రూ.500 నుంచి రూ.4,016కు పెంచిన ఘనత కేసీఆర్‌దే అన్నారు. హౌసింగ్‌లో 5 శాతం, విద్యా-ఉద్యోగాల్లో 4 శాతం రిజర్వేషన్లు కల్పించామని చెప్పారు. కాంగ్రెస్ సర్కార్ వచ్చాక సీఎం రేవంత్‌రెడ్డి దివ్యాంగుల పెన్షన్ ఒక్క రూపాయి అయినా పెంచారా? అని ప్రశ్నించారు. తెలంగాణలో దివ్యాంగుల చట్టాన్ని సమర్థంగా అమలు చేసి దేశంలోనే బెస్ట్ రాష్ట్రంగా అవార్డు తెచ్చిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. దివ్యాంగుల సమస్యలపై అసెంబ్లీలో సర్కార్‌ను నిలదీస్తామని హామీ ఇచ్చారు. కేసీఆర్‌తో చర్చించి బీఆర్ఎస్‌లో దివ్యాంగుల విభాగం ఏర్పాటు చేస్తామని ప్రకటించారు.

టీచర్లకు టెట్ డేట్ ఫిక్స్.. సెప్టెంబర్ 8, 9న ఎగ్జామ్!

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, ఆగస్టు 29:



తెలంగాణలో ఇన్-సర్వీస్ టీచర్లకు గుడ్ న్యూస్. ప్రత్యేక ఉపాధ్యాయ అర్హత పరీక్ష(టెట్) షెడ్యూల్‌ను విద్యాశాఖ రిలీజ్ చేసింది. సెప్టెంబర్ 8, 9 తేదీల్లో ఆన్‌లైన్‌లో టెట్ నిర్వహించనున్నట్లు ప్రకటించింది. రాష్ట్రవ్యాప్తంగా 24,983 మంది టీచర్లు ఈ పరీక్షకు హాజరుకానున్నారు. రోజుకు మూడు షిఫ్టుల్లో ఎగ్జామ్ జరగనుంది. ఉదయం 9 నుంచి 11.30 వరకు, మధ్యాహ్నం 2 నుంచి 4.30 గంటల వరకు పరీక్షలు నిర్వహించనున్నారు. సెప్టెంబర్ 8న పేపర్-1తో పాటు
పేపర్-2(తెలుగు, ఇంగ్లిష్ మీడియం) పరీక్షలు ఉంటాయి. 9న మిగతా మీడియాలకు సంబంధించిన పేపర్-2 ఎగ్జామ్ నిర్వహిస్తారు. నిర్దేశిత అర్హతలు ఇంకా సాధించని ప్రభుత్వ, సంబంధిత పాఠశాలల్లో పనిచేస్తున్న టీచర్ల కోసం ఈ స్పెషల్ టెట్ నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. హాల్‌టికెట్లు, పూర్తి వివరాల కోసం విద్యాశాఖ అధికారిక వెబ్‌సైట్‌ను చూడాలని సూచించారు.

నేపాల్‌కు తప్పలేదు.. విదేశీ సాయం ఓకే.. భారత్ సహా 4 దేశాల రెస్క్యూ టీమ్స్‌కు గ్రీన్ సిగ్నల్

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, ఆగస్టు 29:

జలప్రళయంతో అతలాకుతలమైన నేపాల్ చివరకు విదేశీ సాయం తీసుకునేందుకు ఓకే చెప్పింది. టన్నెల్ రెస్క్యూ, డీఎన్ఏ పరీక్షలు, మృతదేహాల గుర్తింపు వంటి క్లిష్ట పనులకు భారత్, చైనా, ఆస్ట్రేలియా, దక్షిణ కొరియా నిపుణుల సాయం కోరింది. భారత్ ఇప్పటికే నిపుణుల బృందాన్ని పంపేందుకు సిద్ధమైంది. నేపాల్ ప్రభుత్వ తాజా లెక్కల ప్రకారం 626 మంది మృతి చెందగా.. 2,426 మంది ఆచూకీ తెలియడం లేదు.భారీ వర్షాలు, కొండచరియల కారణంగా రెస్క్యూ ఆపరేషన్లకు ఆటంకాలు ఎదురవుతున్నాయి. గల్లంతైన వారిలో విదేశీయులు కూడా భారీగా ఉండటంతో టెక్నికల్ ఎక్స్‌పర్ట్స్ అవసరం పెరిగింది. ఆస్పత్రుల్లో మృతదేహాలను భద్రపరిచేందుకు కూడా స్థలం కొరత ఏర్పడింది. దీంతో 'సాయం వద్దు' అన్న నేపాల్ సర్కార్ నిర్ణయం మార్చుకుని.. స్పెషలిస్ట్ టీమ్స్‌కు తలుపులు తెరిచింది.

వెనిజులా ఆయిల్‌పై అమెరికా కన్ను.. 65 బిలియన్ బ్యారెళ్లపై 'మెగా డీల్'!

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, ఆగస్టు 29:

అంతర్జాతీయ ఆయిల్ మార్కెట్‌లో అమెరికా మరో బిగ్ గేమ్ మొదలుపెట్టింది. వెనిజులాతో 65 బిలియన్ బ్యారెళ్ల ప్రూవెన్ ఆయిల్ రిజర్వులపై మెజారిటీ అమెరికా కంట్రోల్ వచ్చేలా ఒప్పందం కుదిరిందని అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. దీన్ని 'వరల్డ్ హిస్టరీలోనే బిగ్గెస్ట్ ఆయిల్ డీల్'గా ఆయన అభివర్ణించారు.
ప్రైవేట్ బిజినెస్ భాగస్వామ్యంతో వెనిజులా ఆయిల్ రంగంలో భారీ ఇన్వెస్ట్‌మెంట్లు రానున్నాయి. సుమారు 100 బిలియన్ డాలర్ల పెట్టుబడులు ఆకర్షించే అవకాశం ఉండగా.. వెనిజులాకు పన్నుల రూపంలో 209 బిలియన్ డాలర్ల వరకు ఆదాయం రావచ్చని అక్కడి ప్రభుత్వం చెబుతోంది. అమెరికాకు ఆయిల్ సప్లై పెరగడంతో గ్యాస్ ధరలు తగ్గుతాయని ట్రంప్ అంటున్నారు. అయితే డీల్ పూర్తి వివరాలు ఇంకా క్లియర్‌గా బయటకు రాలేదు.

డోక్లామ్, గల్వాన్ జనరల్‌పై వేటు.. జిన్‌పింగ్ 'క్లీనప్'లో జావో జోంగ్‌కీ!

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, ఆగస్టు 29

: చైనా సైన్యంలో కీలక జనరల్, భారత్‌తో డోక్లామ్, గల్వాన్ ఘర్షణల సమయంలో వెస్ట్రన్ థియేటర్ కమాండ్ చీఫ్‌గా ఉన్న జావో జోంగ్‌కీపై వేటు పడింది. చైనా అత్యున్నత రాజకీయ సలహా సంస్థ నుంచి ఆయనను తొలగించడంతో పాటు మరో రెండు పదవుల నుంచి కూడా తప్పించారు. అయితే జావోను ఎందుకు తొలగించారనే దానిపై బీజింగ్ ఎలాంటి క్లారిటీ ఇవ్వలేదు. అవినీతి లేదా ఇతర చట్ట ఉల్లంఘనలపై విచారణ జరుగుతోందా అన్నదీ వెల్లడించలేదు. జిన్‌పింగ్ చేపట్టిన సైనిక ప్రక్షాళనలో భాగంగానే ఈ చర్య జరిగి ఉండొచ్చని విశ్లేషణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే చైనా సెంట్రల్ మిలిటరీ కమిషన్‌కు చెందిన జాంగ్ యూషియా, లియూ జెన్‌లిలను కూడా తొలగించింది. గల్వాన్ క్లైమ్‌లో ఇండియాతో తలపడిన జనరల్‌పై వేటు పడటం ఇప్పుడు చైనా సైన్యంలో హాట్ టాపిక్‌గా మారింది.

'టీ కప్పులు కూడా రెండు రకాలా?'..

కుల వివక్షపై రాహుల్ గాంధీ ఫైర్!

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, ఆగస్టు 29: దేశంలో దళితులపై ఇంకా కుల వివక్ష కొనసాగుతోందంటూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ.. కొన్ని టీ దుకాణాల్లో దళితుల కోసం సెపరేట్ కప్పులు పెడుతున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఉత్తరాఖండ్‌లో ప్రసంగించిన ప్రాంతాన్ని ఆయన కార్యక్రమం తర్వాత 'శుద్ధి' చేశారని రాహుల్ మండిపడ్డారు. ఇది ఎస్సీ, ఎస్టీ చట్టాన్ని ఉల్లంఘించడమేనని, ఘటనపై ఇప్పటివరకు ఎఫ్ఐఆర్ కూడా నమోదు కాలేదని అన్నారు. ప్రధాని మోదీ 'ప్రతి కులానికి, మొత్తం దేశానికి ప్రధాని' అని చెబుతున్నారని.. కానీ బీజేపీ నేతలు చేసిన శుద్ధీకరణ ఘటనపై ఎందుకు చర్యలు లేవని ప్రశ్నించారు. ఖర్గేకు న్యాయం జరిగేలా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బీజేపీ సంస్థాగత మార్పులపై తనకు ఇంట్రెస్ట్ లేదని రాహుల్ స్పష్టం చేశారు.

ఉగ్రవాదానికి నో చెప్పేద్దాం.. సెంట్రల్ ఏషియాలో మోదీ బిగ్ టూర్!

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, ఆగస్టు 29:

ఉగ్రవాద రహిత ప్రాంతం కోసం భారత్ విజన్‌ను ముందుకు తీసుకెళ్లేందుకు ఎదురుచూస్తున్నానని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఆగస్టు 29 నుంచి సెప్టెంబర్ 1 వరకు ఉజ్బెకిస్థాన్, కిర్గిస్థాన్‌లో నాలుగు రోజుల పర్యటనకు శనివారం బయల్దేరారు. తొలుత తాష్కెంట్‌లో ఉజ్బెక్ అధ్యక్షుడు షవ్కత్ మిర్జియోయెవ్‌తో భేటీ కానున్నారు. ఇరుదేశాల మధ్య ట్రేడ్, ఇన్వెస్ట్‌మెంట్స్, డిజిటల్ కనెక్టివిటీ, రక్షణ, ఎనర్జీ రంగాలపై కీలక చర్చలు జరపనున్నారు. అలాగే లాల్‌బహదూర్ శాస్త్రి మెమోరియల్, మహాత్మాగాంధీ కేంద్రాన్ని మోదీ సందర్శించనున్నారు. 'వికసిత్ భారత్--యాంగీ ఉజ్బెకిస్థాన్' లక్ష్యాలకు అనుగుణంగా భాగస్వామ్యాన్ని మరింత స్ట్రాంగ్ చేయడమే టూర్ ఉద్దేశమని ప్రధాని తెలిపారు.

ట్రెండింగ్, క్రైం

ఇయ్యాలి NEWS

Local 2 GlobaL

https://epaper.eyyaltynews.in/

బిగ్‌బాస్ హౌస్‌లోకి 10 మంది కామన్ పీపుల్..

ఈసారి మస్త్ మసాలా!

ఇయ్యాలి న్యూస్, సిన్మా ఆగస్టు 29

:హైదరాబాద్‌లో గప్‌చుప్‌గా బిగ్‌బాస్ తెలుగు 10వ సీజన్‌కు రంగం సిద్ధమవుతోందట.. అందుతున్న సమాచారం ప్రకారం వచ్చే నెల 6న ఆదివారం గ్రాండ్‌గా షో స్టార్ట్ కానున్నట్లు టాక్. కంటెస్టెంట్లను ఫైనల్ చేసే పనిలో బిగ్‌బాస్ టీమ్ బిజీగా ఉందట. గత సీజన్‌లో 'అగ్ని పరీక్ష'తో సామాన్యులకు ఛాన్స్ ఇచ్చినట్టే.. ఈసారి కూడా అదే స్ట్రాటజీ ఫాలో కానున్నట్లు సమాచారం. మొత్తం 14 మందితో షో మొదలై.. ఫస్ట్ ఫేజ్‌లో 4-5 మంది కామన్ పీపుల్ ఎంట్రీ ఇవ్వనున్నారట. ఆ తర్వాత వైల్డ్‌కార్డుతో మరో 4-5 మందిని దింపనున్నట్లు టాక్. అంటే మొత్తంగా 10 మంది సామాన్యులు హౌస్‌లోకి వచ్చే ఛాన్స్ ఉందట. దేబ్జానీ మోదక్, ముఖేష్ గౌడ, రాంప్రసాద్, పొట్టి నరేష్, కృష్ణుడు, చైత్ర రాయ్, వర్షిణి తదితరుల పేర్లు కూడా వినిపిస్తున్నాయి.

రోజ్ సర్దానా కా నయా లుక్.. సోషల్ మీడియాలో ఫుల్ వైలెంట్!

ఇయ్యాలి న్యూస్, సిన్మా ఆగస్టు 29:

మన హైదరాబాదీ రోజీ సర్దానా అలియాస్ రోజ్ సర్దానా తన ఖతర్నాక్ స్టైల్‌తో దూమ్ మచాస్తోంది. కడక్ అదా, పైసా వసూల్ గ్లామర్‌తో కుర్రాళ్ల దిల్ జిగర్ గెలుచుకుంటోంది. రీసెంట్‌గా రిలీజ్ చేసిన ఫోటో షూట్ ఫ్రేమ్స్ ఉస్తాద్ లెవల్లో ఉన్నాయి.చిన్న తెర నుంచి వెండితెర వరకు తన ఆత్మవిశ్వాసం, బేఫికర్ యాటిట్యూడ్‌తో లైమ్‌లైట్‌లో దూసుకుపోతోంది. బాల్కనీ నవాబ్ అయినా, గల్లీ కుర్రోడైనా.. ఈ పటాకా లుక్స్‌కి ఫిదా అవ్వాల్సిందే. రోజురోజుకీ కెరీర్‌లో లెవెల్ పెంచుకుంటూ సినీ ఇండస్ట్రీలో అస్సలు తగ్గట్లేదు గురూ!

కిర్రాక్ లుక్‌తో.. దిల్ ఖుష్ చేసిన శృతి చౌహాన్..!

ఇయ్యాలి న్యూస్, సిన్మా ఆగస్టు 29:

ఎరుపు రంగు ట్రెడిషనల్ డ్రెస్సుకొని మన శృతి చౌహాన్ ఇచ్చిన ఎంట్రీ ఉందో.. బాబోయ్, పూరా బాంబ్ లాగా మెరిసిపోతోంది.. చెవులకి గోల్డెన్ ఝుంకాలు, చేతులకి లాల్ గాజులు, నుదుటిపై మస్త్ బొట్టు పెట్టి అసలు సిసలైన హైదరాబాద్ షెహజాదీలా ఉంది. తన పోనీటెయిల్‌ను సెట్ చేయడానికి అట్లా చేతులు పైకెత్తిన లుక్ అయితే ఏక్ దమ్ హుందాగా, మైండ్ బ్లాకింగ్ ఆకర్షణీయంగా ఉంది భాయ్. ఈ సాంప్రదాయ రాణిని చూసి కుర్రాళ్ల గుండెల్లో గిల్‌గిల్‌లు స్టార్ట్ అయిపోయాయి. పోరీ లుక్ చూసి జనాలు "క్యా బాత్ హై యారో.. సూపర్!" అని ఫిదా అయిపోతున్నారు.

హైదరాబాద్ ఫ్యాషన్ మిర్చి: శ్రద్ధా శ్రీనాథ్ పచ్చ డ్రెస్సులో కిర్రాక్ గ్లామర్!

ఇయ్యాలి న్యూస్, సిన్మా ఆగస్టు 29

అరే భాయ్, శ్రద్ధా శ్రీనాథ్ లేటెస్ట్ లుక్ చూస్తే దిమాగ్ ఖరాబ్ అవ్వాల్సిందే.. గ్రీన్ కలర్ డ్రెస్సులో మెరిసిపోతూ అస్సలు కిర్రాక్ లుక్ ఇచ్చింది. ఆ పైనుంచి ఆమె నునుపైన పోనీటెయిల్, కాన్ఫిడెంట్ గాజుల బంగారు చెవిపోగులు చూస్తే "క్యా బాత్ హై" అనాల్సిందే. కాలర్‌బోన్ దగ్గర ఉన్న టాటూ విత్ వైట్ బ్యాక్‌గ్రౌండ్... జస్ట్ పసంద్ గురూ..ఆమె ఆత్మవిశ్వాసం, హుందాతనం చూస్తే ఫ్యాన్స్ అంతా ఫ్లాట్ అయిపోయారు. శ్రద్ధా శ్రీనాథ్ ఈ నయా అవతార్‌తో సోషల్ మీడియాలో ఫుల్ ఫైర్ పుట్టిస్తోంది..

నాగ్ 'కింగ్ 100' గ్లింప్స్ రచ్చ..

డిసెంబర్ 24న బాక్సాఫీస్ ధమాకా!

ఇయ్యాలి న్యూస్, సిన్మా ఆగస్టు 29:

నాగార్జున బర్త్‌డే స్పెషల్ గా వచ్చిన 'కింగ్ 100' గ్లింప్స్ చూస్తే దిమాగ్ ఖరాబ్ అవ్వాల్సిందే! రా కార్తీక్ డైరెక్షన్ లో వస్తున్న ఈ సినిమా నుంచి పక్కా మాస్ అప్ డేట్ ఇచ్చేసారు."డబ్బు లేనప్పుడు లూజర్ అన్నారు, కింగ్ అన్నారు" అంటూ నాగ్ చెప్పిన గైరాట్ డైలాగ్, ఆర్ఆర్, విజువల్స్ అస్సలు కిర్రాక్ ఉన్నాయ్! లాస్ట్ లో ఒక పాపతో నాగ్ కనిపిస్తే, అసలు ఆ కహానీ ఏంటో అని పబ్లిక్ లో ఫుల్ క్యూరియాసిటీ పెరిగిపోయింది. పేదోడి నుంచి కింగ్ లా ఎలా ఎదిగాడో చూపించే ఈ పైసా వసూల్ బొమ్మ డిసెంబర్ 24న థియేటర్లలో రచ్చ లేపానికి రెడీ అయిపోయింది.

ఈసారి నాగార్జున బాక్సాఫీస్ దగ్గర సాలిడ్ హిట్ కొట్టడం ఖాయం..

డిసెంబర్ రేసులో ఖతర్నాక్ ఫైట్

ప్రభాస్, నాగ్, బాలయ్య బాక్సాఫీస్ ధమాకా!

ఇయ్యాలి న్యూస్, సిన్మా ఆగస్టు 29:

ప్రతి పండక్కి సంక్రాంతి పోరు చూడటం నార్మల్ అయిపోయింది. కానీ ఈసారి డిసెంబర్‌లోనే దిమాగ్ ఖరాబ్ చేసే ఫైట్ ఉండేలా ఉంది.. సీన్ ఏందంటే... సంక్రాంతికి ముందే బాక్సాఫీస్ దగ్గర గట్టి రచ్చ జరగబోతోంది. రెబల్ స్టార్ ప్రభాస్ 'ఫౌజీ'తో డిసెంబర్ 3న దిల్ ఖుష్ చేయాలంటే, మన నాగార్జున 'కింగ్ 100'తో డిసెంబర్ 24న గద్దె పట్టుకొని రెడీ అయ్యాడు. ఇక బాలయ్య బాబు 'ఎన్బీకే 111' కూడా డిసెంబర్‌లోనే మాస్ ఎంట్రీ అందించడానికి ప్లాన్ చేస్తున్నాడు.టైం ఇంకా చాలా ఉంది కాబట్టి, ఈ లిస్టులో ఇంకెన్నో బడా సినిమాలు చేరే ఛాన్స్ ఉంది బాస్! పండగ్గంటే ముందే సినిమా హాల్స్ లో ఫుల్ పైసా వసూల్ హంగామా పక్కా. మరి ఈ డిసెంబర్ ధమాకాలో ఎవరిది అస్సలు కిర్రాక్ విన్ అవుతుందో చూడాల్సిందే.

వేపచెట్టు పంచాయితీ.. ఇద్దరిని లేపేసింది!

ఇయ్యాలి న్యూస్, వెబ్ డెస్క్, ఆగస్టు 29

: సూర్యాపేట జిల్లా మేళ్లచెరువు మండలం ఎర్రగట్టుతండాలో చిన్న వేపచెట్టు విషయంలో ఏళ్లుగా నడుస్తున్న పంచాయితీ శనివారం రక్తపాతానికి దారితీసింది. 25 ఏళ్లుగా అమరబోయిన వెంకటేశ్వర్లు, భూక్యా సైదా కుటుంబాల మధ్య ఉన్న వివాదం మరోసారి భగ్గుమంది. వేపచెట్టును నరికించడంతో ఇరువర్గాల మధ్య మాటామాటా పెరిగి ఘర్షణ జరిగింది. ఈ క్రమంలో భూక్యా రాము గొడ్డలితో వెంకటేశ్వర్లుపై దాడి చేయడంతో ఆయన అక్కడికక్కడే మృతి చెందాడు. అడ్డుకునేందుకు వచ్చిన రాముతండ్రి సైదాపైనా దాడి జరగడంతో ఆయన కూడా ప్రాణాలు కోల్పోయాడు.దీంతో గ్రామంలో టెన్షన్ వాతావరణం నెలకొంది. ఆగ్రహించిన గ్రామస్థులు రాము ఇంటిపై రాళ్ల దాడికి దిగారు. పరిస్థితిని కంట్రోల్ చేసేందుకు వెళ్లిన ఎస్సై నవీన్‌కుమార్‌పై కూడా గొడ్డలితో దాడి జరగడంతో ఆయనకు గాయాలయ్యాయి. పోలీసులు రాముని అదుపులోకి తీసుకుని కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పెట్రోల్ బంకులో గాడిదతో బైక్ పోల్చడమేంటి.. గోయెంకా కామెంట్ అదుర్స్!

ఇయ్యాలి న్యూస్, వెబ్ డెస్క్, ఆగస్టు 29:

పెట్రోల్ రేట్లు మండిపోతున్నాయ్ కదా.. మరి ఈ బైక్ ఉంటే ఫుల్ సేవింగ్స్.. ఆర్‌పీజీ గ్రూప్ చైర్మన్ హర్ష్ గోయెంకా ఎక్స్‌లో షేర్ చేసిన ఓ 8 సెకన్ల వీడియో ఇప్పుడు నెట్టింట దుమ్మురేపుతోంది. వీడియోలో ఓ గాడిదను ఏకంగా బైక్‌లా రెడీ చేశారు. వీపుపై సీటు, తల దగ్గర హెడ్‌లైట్లు, సిగ్నల్ లైట్లు పెట్టి అచ్చం మోటార్‌సైకిల్ మాదిరిగా మార్చేశారు. దీనిపై హర్ష్ గోయెంకా ఫుల్ ఫన్‌గా.. "ఇది తప్పకుండా కొనాలి. గడ్డితో నడుస్తుంది.. పెట్రోల్, ఛార్జింగ్ అవసరం లేదు.. ఆటోమేటిక్ హెడ్‌లైట్లు కూడా ఉన్నాయి" అంటూ క్యాప్షన్ ఇచ్చారు. వీడియోకు నెటిజన్లు కూడా మస్త్ కామెంట్లు చేస్తున్నారు. "ఎలక్ట్రిక్ వెహికల్ కాదు.. గ్రాస్ వెహికల్" అంటూ కొందరు సెటైర్లు పేల్చారు. మరికొందరు మాత్రం మూగజీవిపై ఇలాంటి ప్రయోగాలపై అసంతృప్తి వ్యక్తం చేశారు.

పసివాడిపై టీచర్ పాశవికం..

స్కూల్లోనే దెబ్బల మోత!

ఇయ్యాలి న్యూస్, వెబ్ డెస్క్, ఆగస్టు 29:

ఆదిలాబాద్ జిల్లా బోథ్‌లో దారుణం వెలుగులోకి వచ్చింది. ఏబీసీడీలు సరిగ్గా రాయలేదని నాలుగేళ్ల నర్సరీ బాలుడిపై ఓ టీచర్ విచక్షణారహితంగా దాడి చేసినట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి. కుచులాపూర్‌లోని వేదం పాఠశాలలో ఆగస్టు 27న ఈ ఘటన జరిగినట్లు సమాచారం. చేతితో, కర్రతో ఏకంగా ఎనిమిది నిమిషాల పాటు బాలుడిని కొట్టిన దృశ్యాలు సీసీ కెమెరాలో రికార్డయ్యాయని తల్లిదండ్రులు తెలిపారు. ఇంటికి వెళ్లిన బాలుడి చెవులు, చెంపలు, వీపు, తొడలపై ఎర్రటి గాయాలు కనిపించడంతో కుటుంబసభ్యులు స్కూల్‌కు వెళ్లి సీసీటీవీ పరిశీలించారు. దృశ్యాలు చూసి షాక్‌కు గురైన తల్లిదండ్రులు, బంధువులు పోలీస్ స్టేషన్ ఎదుట ఆందోళనకు దిగారు. టీచర్ సింధూజ, పాఠశాలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పురుషోత్తం తెలిపారు. ఈ ఘటనపై పూర్తి విచారణ జరిపి డీఈవోకు నివేదిక ఇస్తామని ఎంఈవో మహమ్మద్ హుస్సేన్ తెలిపారు.

ON BEHALFOF RRR MEDIA PVT LIMITED ..2-3-606/49/4.. PATELNAGER.. AMBER PET, HYDERABAD, TELNGANA.. 500013,
EDITOR: RAMANRAJU RATHNA, RNI NO TG/2024/1093.. email:ramannews9@gmail.com..phon 9949152838, 7013794396